మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 22 అక్టోబరు 2024 పేజీలు 8

## జూరాల ప్రాజెక్టుకు వరద : 16 క్రస్ట్ గేట్లు ఎత్తివేత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది వారం రోజులుగా మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదిలారు అలాగే ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీటి శాతం మరింత పెరిగి జూరాలకు 1,13,000 క్యూసెక్కుల నీరు వస్తుందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 16 గేట్లు తెరిచి 82,980 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 34,559 క్యూసెక్కుల నీటిని ,ఆవిరి రూపంలో 47 కుడి కాలువ ద్వారా 720 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 640 , ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9,275 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 1,19,696 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

### - ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్





**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధుల నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థానిక జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో పోలీసు అమరవీరులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ,జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ నివాళ్లు అర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. దేశానికి ఎనలేని సేవలు అందిస్తు శాంతిభద్రతల రక్షణలో, అసాంఘిక శక్తుల నుండి, టెర్రరిస్టుల నుండి రక్షణ కల్పించడంలో మన కుటుంబాలకు భద్రత కల్పించడంలోనూ అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. దేశ రక్షణలో తన యొక్క ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీసు అమరవీరుల పేర్లు గల పుస్తకాన్ని జిల్లా ఎస్పీకి అందించారు.పోలీసు అమరవీరుల స్తూపానికి పూల బొకేతో అంజలి ఘటించి పోలీసు అమరవీరుల కుటుంబాలతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ దేశాన్ని కాపాడే వారు సైనిక జవాన్లు అయితే, అంతర్గత శక్తుల నుండి ప్రజలను కాపాడి, వారి భద్రతకు భరోసా ఇస్తూ, సామాజిక ఆస్తులు రక్షించేది పోలీసులని తెలిపారు. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, పదిమంది పోలీసులు సియాచిన్ బార్డర్లో అమరులైన రోజును వారి జ్ఞాపకంగా, వారిని స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీసుల అమరవీరుల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, తెలిపారు. సమాజ రక్షణకు 24 గంటలు విధి నిర్వహణలో ఉంటూ సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీసులను ఈ సందర్భంగా అభినందించారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోలిస్తే పోలీసుల విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీసులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు . సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ఎంతో ధైర్య సాహసాలతో, అనునిత్యం సమాజ రక్షణకై పాటుపడుతున్నారని విధి నిర్వహణలో తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తున్నారని ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలను కొనియాడారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కొరకు, శాంతి భద్రతలు కాపాడడంలోనూ బందోబస్తు కల్పించడం లోనూ ఎన్నికల ప్రక్రియలోను అసాంఘిక కార్యక్రమాలు అడ్డుకోవడంలోనూ టెర్రరిస్టుల నుండి భద్రత కల్పించడంలోనూ ప్రజల సుఖంగా జీవనం సాగించడంలోనూ నిరంతరం తమ సేవలు అందిస్తూ ప్రాణాలు సైతం వదులుకుంటున్న పోలీస్ అమరవీరుల సేవలు వెలకట్టలేనివని తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించడానికి గల కారణం పోలీసుల సేవలేనని,పోలీసులు విధి నిర్వహణలో నిత్యం తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయక ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని వారి యొక్క సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడాలని, విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళు లర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం పోలీసు మిగతా 2లో

# ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థకు పూర్తి సహకారం

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థకు ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మంచు లక్ష్మి జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా స్వచ్ఛంద సంస్థ కు ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లాలోని వెనుకబడ్డ ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి,ముఖ్యంగా గట్టు మండలంలో మీ ఫౌండేషన్ ద్వారా పాఠశాలల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమైనవి అన్నారు. మీ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న పాఠశాలలన్నింటినీ నేరుగా సందర్శిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కొత్తగా 140 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి మంచి అందించే విధంగా, విస్తృతంగా పర్యటించి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించే విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి రాబోవు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ, డి.ఈ.ఓ రవీందర్, సిబ్బంది, పాల్గొన్నారు.



## కొలువుదీరిన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమాము సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించారు. నారాయణ పేట్ జిల్లా మార్కెట్ కమిటీ అధికారిణి బాలా మణి పాలక మండలి సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్‌గా ముద్ది భీమప్ప (మద్దూరు), వైస్ చైర్మన్‌గా గిరి ప్రసాద్ రెడ్డి (మీర్జాపూర్), సభ్యులుగా లక్ష్మణ్ నాయక్(మద్దూర్),హాజీ మొయినుద్దీన్(కోస్గి), కోటగడ్డ వెంకటయ్య(కోస్గి), రామచంద్ర రెడ్డి(ముశ్రీఫా), పుల్లం గారి శంకర్ రెడ్డి(పోతిరెడ్డి పల్లి), రావుల చెన్నారెడ్డి,కావలి లక్ష్మీ,గండిడ్ దేవేందర్(కోస్గి),కావలి చిన్న హనుమంతు, పోలీస్ రవీందర్ రెడ్డి, పూరి వీరేశలింగం(కోస్గి),కొత్తూరు సూర్య ప్రకాష్ రెడ్డి, తదితరుల చేత ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నూతన చైర్మన్ ముద్ది భీమప్ప మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేస్తే గుర్తింపు తప్పకుండా వస్తుంది అనడానికి నేనే ఉదాహరణ అని అన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ నాకు తెలియకుండానే పదవి వరించిందని అన్నారు.కోస్గి మార్కెట్ అభివృద్ధి తన శక్తి వంచన లేకండ శ్రమిస్తానని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా నాకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి గార్లకు కృత్ఙతలు తెలిపారు.అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ మాట్లాడుతూ నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ కోస్గి మార్కెట్ కమిటీ ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.మార్కెట్ లో రైతులకు కావలసిన వసతుల ఏర్పాటు చేయాలని,కనుగోళ్ళు కూడా జరిగేలా వ్యాపారులకు సహకరించి మార్కెట్ ను అభివృద్ధి చేయాలని కోరారు.కొడంగల్ ప్రాంతం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండటం మన అదృష్టం ముఖ్యమంత్రి సహకారంతో రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ మధుకర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్షన్ రెడ్డి,తుడుం శ్రీనివాస్,మేకల రాజేష్,నాగులపల్లి శ్రీనివాస్, మాస్టర్ శ్రీనివాస్, నాగులపల్లి నరేందర్, హరికుమార్, హన్మంత్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, టెంట్ నర్సిములు, కోస్గి, మద్దూర్ మండలాల నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

### కంచిరావుపల్లి విజ్ఞారాజా రైస్ మిల్లులో

# ఏమి జరుగుతుంది...?

- ఒక మిల్లు కటా బియ్యం.. మరో మిల్లు తరలింపు ..?
- 2023 - 24 రైస్ రికవరీ లో నూ అంతులేని అవినీతి..?
- అక్రమ రేషన్ దందాలో మిల్లర్లకు సహకరిస్తున్న సివిల్ సప్లై అధికారుల ...?
- మిల్లర్ల నుండి కోటా రాబట్టేందుకు ఎంతకైనా దిగజారుతున్న అధికారులు..?
- జిల్లాకు చెడ్డ పేరు తెస్తున్న రేషన్ బియ్యం మాఫియా




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న మిల్లర్లు నేడు ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోటా కోసం అక్రమాలకు పూనుకున్నారు. జాతీయ పంపిణీ పథకం ద్వారా జిల్లాలో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం దళారుల నుండి కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి అప్పచెప్పుతున్న వైనం. ఈ క్రమంలో కొంతమంది మిల్లర్లు చేస్తున్న అక్రమాలకు అదుపు లేకుండా పోతుంది. అధికారులకు వ్యవహారం అంతా తెలిసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విస్మయం కలగజేస్తుంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోటా బియ్యాన్ని ఎలాగైనా పూర్తి చేయాలని ఫ్రస్టేషన్ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మిల్లర్ల యొక్క కోటాను భర్తీ చేసేందుకు వేరే మార్గం లేదన్నట్టుగా అధికారులు దిగజారి జిల్లాలో అక్రమ రేషన్ దందాకు వత్తాసు పలుకుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.జిల్లా అధికారులు అక్రమాలకు పాల్పడుతున్న మిల్లులపై అడపాదడపా తనిఖీలు చేపడుతూ కేసులు నమోదు చేస్తున్న ఆగని అక్రమాలు. ప్రభుత్వానికి కేటాయించాల్సిన ధాన్యాన్ని కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై ఆర్ ఆర్ యాక్ట్ అమలు చేస్తున్నారు. జిల్లాలో మిల్లర్లు అవలంబిస్తున్న మిగతా 2లో

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీసుల ర్యాలీని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్, బాదావత్ సంతోష్, జెండా ఊపి ప్రారంభించారు. పరెడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీసుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పరెడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, పోలీసు ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ఏమి జరుగుతుంది..?

(మొదటి పేజీ తరువాయి)

తీరుపై కలెక్టర్ సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో బియ్యం పంపిణీ పై ప్రతినిత్యం పౌరసరఫరా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మిల్లర్ల నుండి కోటా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.సీఎంఆర్, ఎఫ్ సి ఐ కు చెల్లించాల్సిన బియ్యాన్ని అక్రమ మార్గాల్లో కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి పంపిస్తున్నారని చెప్పేందుకు ఇటీవల స్పెషల్ బ్రాంచ్ పోలీసులు నమోదు చేసిన కేసులే సాక్ష్యం. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న విఘ్నరాజ రైస్ మిల్ అక్రమ రేషన్ దందాకు అడ్డాగా మారిందనీ ఆరోపణలు గుప్పు మంటున్నాయి అక్రమ మార్గంలో పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో కోట పూర్తి చేయని కొన్ని మిల్లులకు ఆసరాగా నిలుస్తుంది. ప్రతి నెల దాదాపు రెండు నుంచి మూడు టన్నుల వరకు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి అవసరమైన మిల్లులకు పేరు మీద రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు సమాచారం. సోమవారం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వర ట్రేడర్స్ పేరిట కంచిరావుపల్లిలోని విఘ్నరాజా రైస్ మిల్లు నుండి ధాన్యాన్ని పంపించడం అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.ఈ సంఘటనకు పాల్పడిన ఇరుమిల్లులపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారన్నదానిపై సందిగ్ధం నెలకొంది. డిఫాల్టర్ మిల్లర్లపై కూడా అధికారులు సవితి తల్లి ప్రేమ చూపించడం ఏ మేరకు అధికారుల పనితీరుకు అద్దం పడుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన సన్ షైన్ స్కూలు విద్యార్థులు




**నారాయణపేట టౌన్ మేజర్న్యూస్:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు నిర్వహిస్తున్న అండర్ 14 కరాటే పోటీలలో స్థానిక సన్ షైన్ స్కూలు విద్యార్థులు స్రవంతి మడివాల్( ఏడవ తరగతి) మరియు కార్తీక్ (ఆరవ తరగతి) రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా, నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది నేషనల్ లెవెల్‌లోకి వెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్కూలు కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన, కరాటే కోచ్ అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 27వ వార్డును పట్టించుకోండి

### - సమస్యలు విన్నవించుకున్న కాలనీవాసులు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ 27వ వార్డు ఇందిరానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటి ప్రజావాణి అధికారి మంజులకు వినతిపత్రం అందజేశారు. తాగునీటి సమస్య నెలకొందని, 15 రోజులకు ఒకసారి నీళ్ళు వస్తున్నాయని, వాటర్ మెన్ ప్రశ్నిస్తే ఏవేవో కారణాలు చెబుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 15 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యి గుంతలు పడ్డాయని, కొత్త రోడ్లు వేయాలని కోరారు. మోరీలు విశాలంగా లేవని, కొన్ని ప్రాంతాల్లో మూరీలు కూడా లేవని, పది నుంచి పదిహేను రోజులకు ఒకసారి చెత్తతీయడం, రోడ్లు ఊడ్చడం చేస్తున్నారని పేర్కొన్నారు. మోరీలు తీసిన చెత్తను ట్రాక్టర్లు తీసుకువెళ్లడం మరిచిపోతున్నారని, గట్టిగా అడిగితే వర్కర్స్ లేరని బదులు చెప్పడం జరుగుతుందన్నారు. 27 వార్డులోని ఇందిరానగర్ గాంధీ నగర్ లో నెలకొన్న సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరించాలని కోరారు . వినతి పత్రం అందజేసిన వారిలో గంగారం భీమ్ రాజ్ మాదిగ, మేఘమాల, రవికుమార్, దేపల్లి చెన్నయ్య, జానీ, రవికుమార్ యాదవ్ ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన శిక్షణ కలెక్టర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శిథిలవస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల,గురుజాల్ పాఠశాలను సోమవారం శిక్షణ కలెక్టర్ గరిమ నరుల సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలల డిస్మెటల్ , నిర్మాణ అంచనా వివరాలు సేకరించారు. ముఖ్యంగా పాఠశాల గదులు శిథిలవస్థకు చేరి స్లాబ్ నుంచి పెచ్చులు ఊడిపడడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళన గురవుతున్నారు. కృష్ణ ప్రాథమిక పాఠశాలను రైతు వేదిక భవనానికి మార్చి భోధనను కొనసాగించె విధంగా జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించి సమస్యలు పరిష్కారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, ఎంపీడీవో జానయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ ఏఈ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలను విజయవంతం చేద్దాం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో త్వరలో జరగబోయే సీఎం కప్ 2024 క్రీడల సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ యువతకు క్రీడల పట్ల చైతన్యం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము సీఎం కప్ నిర్వహించుటకు ఆదేశించడం జరిగినది. దానికి అనుగుణంగా ఈరోజు సన్నాక సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పీడీలు, పీటీలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ క్రీడలను గ్రామస్థాయిలో మరియు మండలం స్థాయిలో నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నారు కనుక గ్రామ స్థాయిలో అక్టోబర్ 21 నుండి 24 వరకు మరియు మండల స్థాయిలో 26 నుండి 30 వరకు నిర్వహించ బడును. కబడ్డీ వాలీబాల్ కో కో క్రికెట్ ఫుట్బాల్ మరియు అథ్లెటిక్స్ నిర్వహించబడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆయా పాఠశాలలో నుండి విద్యార్థులను పంపించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకొని క్రీడలలో ముందుకు వెళ్లాలని అన్నారు.

## వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రథమ మహాసభలను విజయవంతం చేయండి

### -సంఘం జిల్లా అధ్యక్షులు కాశప్ప

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రథమ మహాసభలు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో జరగనున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాశప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి రాధమ్మ తెలిపారు. వికలాంగుల హక్కులకై నిరంతరం పోరాడుతున్న ఎంపీ ఆర్ డి మహాసభలకు జిల్లా వ్యాప్తంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అక్టోబర్ 22న మంగళవారము ఉదయం 11 గంటలకు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతాయని ఈ మా హాసభలలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాద్యక్షులు దశరథ్ పాల్గొంటారని తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు 30 ప్లేట్లు వితరణ



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని బైరంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన అనిల్ యాదవ్ సోమవారం 30. భోజన ప్లేట్లను వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం స్థానికుల సహాయ సహకారాలు ఎప్పటికి ఉండాలని వారు కోరారు. ప్లేట్లు వితరణ చేసిన అనిల్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శీను నాయక్, మంజుల ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేఘన, విద్యార్థులు ,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నెలలు గడిచినా కొలిక్కిరాని శ్రీధర్ రెడ్డి హత్య కేసు

- **పోలీస్ స్టేషన్ ముట్టడి చేసిన బిజెపి నాయకులు**
- **రాజకీయ వత్తిడి వల్ల కేసును నీరు కురుస్తున్న పోలీస్ శాఖ**
- **బిజెపి పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు**



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి వాల్మీకి చౌరస్తా నుంచి ర్యాలీ చేసుకుంటూ పొలిస్టేషన్ ను ముట్టడి చేసిన బిజెపి పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామంలో మే 22 న జరిగిన బిఆర్ఎస్ నాయకులు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్యకేసు ఆరు నెలలు గడిచినా కేసు ఛేదించలేక పోతున్న పోలిస్ శాఖ ఇది రాజకీయ వత్తిడి వల్ల కేసు నీరు కారుస్తున్నారన్న అభియోగం వినిపిస్తుందని అన్నారు. ఈ కేసు పరిశీలిస్తున్న పోలిస్ అధికారి ఎక్కడికి వచ్చి కేసు ఇన్వెస్టిగేషన్ ఎంతవరకు చేశారో వివరించాలని పొలిస్టేషన్ లో బైటించారు. అనంతరం డిఎస్పి వెంకటేశ్వరావు చిన్నంబావి పొలిస్టేషన్ వచ్చి కేసు ఇన్వెస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని త్వరలో హంతకులను పట్టుకుంటామని బిజెపి నాయకులకు శ్రీధర్ రెడ్డి తండ్రికి హామీ ఇచ్చారు.కేసుకు సంబంధించిన రిపోర్ట్స్ కోర్టుకు సుబ్మిట్ చేశామని మీతో ఏమైనా ఏవిడెన్స్ ఉన్న దాని కోణంలో కూడా కేసు విచారిస్తామని అన్నారు.20 రోజుల్లో శ్రీధర్ రెడ్డి హత్యకు సంబంధీచిన హంతకులను పోలిస్‌లు అరెస్టు చేయకపోతే భారతీయ జనతాపార్టీ కొల్లాపూర్ నియోజక వర్గ వ్యాప్తిగా ధర్నాలు, రాస్తారోకో చేపడుతామని పోలిస్ స్టేషన్ బయట విలేకర్ల సమావేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధారసింగ్, మండల అధ్యక్షుడు జగ్గరి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య ,మండల ఇంచార్జ్ మల్లికార్జున, కె గోపినాయడు, గణేష్ రెడ్డి, జింకలు కిరణ్, సాయి, డి ఎన్ రాము, దిడ్డి వెంకటయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూమిని రద్దు చేయాలి

### - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు బిజెపి విన్నతి

**అమరచింత, మేజర్న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని కొత్త బస్టాండుకు ఎదురుగా ఉన్న గ్రామకంఠం ప్రభుత్వ భూమిలో అక్రమంగా ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వనపర్తి లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ తెలిపారు. అమరచింత పట్టణంలోని గ్రామకంఠ భూమి (కందకం)ని అక్రమంగా రిజిస్ట్రేషన్ ఆత్మకూరు రిజిస్టార్ చేశారని ఆయన తెలిపారు. గత ఏడాది కిందట అమరచింత తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లు గ్రామ కంఠం భూమిని పరిశీలన చేసి అది ప్రభుత్వ భూమే యని నిర్ధారణ చేసినట్లు ఆయన తెలిపారు. ఏడాది గడుస్తున్న గ్రామకంఠం ప్రభుత్వ భూమిలో సూచిక బోర్డును పెట్టకుండా ఉన్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన దానిని ఇప్పటివరకు రద్దు చేయకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. ట్రస్ట్ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై, ఆత్మకూరు సబ్ రిజిస్టార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు మేర్వ రాజు, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ లు ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసి వినతి పత్రాన్ని సమర్పించారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి

**లింగాల:** కాలిన గాయాలతో హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధి లోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన మహిళ ఓసు సైదమ్మ (35)ఆదివారం రాత్రి ఆస్పత్రిలో మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నంపల్లి గ్రామంలో ఓసు సైదమ్మ ఆమె భర్త లింగస్వామి మద్యం సేవించారు. మద్యం మత్తులో ఓసు లక్ష్మమ్మ ఈనెల 13న వంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాలపాలైన సైదమ్మ ను కుటుంబ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి అటు నుంచి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది.బాధితురాలి కి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## వాలీబాల్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని అభినందించిన ఎంఈఓ కృష్ణయ్య



**కొత్తకోట మేజర్ న్యూస్ :** వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జోనల్ స్థాయి పోటీకి ఎన్నికయ్యాడాని ఎంఈఓ కృష్ణయ్య అన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ అండర్ 14 ఇయర్స్ వాలీబాల్ పోటీలో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గణేష్ నాయక్ అను విద్యార్థి ఆటలో మంచి ప్రతిభ కబర్చగా జోనల్ స్థాయి పోటీకి సెలెక్ట్ అయినందుకు ఎంఈఓ కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకనంద పిఈటి వెంకటేష్ ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో వారి పిల్లలను చదివించడం కష్టమైన తరుణంలో విద్యతో పాటు క్రీడలలోనూ విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో లక్ష్యాన్ని చేరడానికి ముందుకు సాగాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రుల కుటుంబాల విద్యార్థుల క్రీడలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిం వల్ల జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికై భవిష్యత్తులో మంచి విజయాలను సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎంఈఓ కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకనంద పిఈటి వెంకటేష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో డాక్టరేట్ పట్టా అందుకున్న కొన్నూర్ యువకుడు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన ఎర్రమల్ల మొగిలన్న చెన్నై లోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జరిగిన డాక్టరేట్ కార్యక్రమం లో డాక్టర్ అఫ్ సోషల్ సర్వీస్ లో డాక్టరేట్ ఇవ్వటం జరిగింది. చిన్నతనం నుండి సమాజ సేవ చేయడంపై మక్కువ తో ఉండేవా డు. విలువలతో కూడిన సమాజ సేవ చేస్తూ, సమాజ సేవ అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం, ఆత్మీయత అనీ నిరూపిస్తూ నేడు చెన్నై లోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారిచే డాక్టర్ అఫ్ సోషల్ సర్వీస్ డాక్టర్ పట్టా ని పొందటం కొన్నూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డి.ఎస్.పి శ్రీనివాసులు మరియు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొని రక్తాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల స్వామి గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశన్న యాదవ్,వాడకట్టు వినోద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గెస్టు లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదానందం గౌడు ఎన్నిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అతిథి ఆధ్యాప కుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్వకుర్తికి చెందిన అయిల్ సదానందం గౌడు ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఈ మేరకు గెస్టు లెక్చరర్స్ సంఘం (1145)గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్‌రెడ్డి నాంపల్లి జిజేఎల్ ఆఫీసులో ప్రకటిం చారు, అధ్యాపకుల హక్కుల కోసం గత 10 ఏండ్లుగా నిరంతరం అంకితభావంతో కష్టపడుతున్న సదానందం గౌడు ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం న్యాయమైందని డాక్టర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లాడుతూ ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగిందని 1654 మంది అతిథి అధ్యాపకుల కుటుంబా లకు న్యాయం జరిగే విదంగా పని చేస్తానన్నారు. నా మీద నమ్మకంతో గెస్టు లెక్చరర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాధ్యతను అప్పగించిన డాక్టర్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు, భీమేష్, బాల్ రాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చేపపిల్లల తగ్గింపు సరికాదు

### - గతేడాదితో పోలిస్తే 50 శాతం ఇవ్వడం సబబు కాదు - ముదిరాజ్ సామాజిక వర్గానికి దీంతో నష్టం

### - ప్రభుత్వ ప్రతిష్ఠ కూడా దెబ్బ తింటుంది - ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి లేఖ



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ఈ ఏడాది చెరువులు, కుంటల్లో వదిలిన చేప పిల్లల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే సగమేనని, సగం మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిబంధన విధించి, ఆ ప్రకారంగానే చేప పిల్లలను సరఫరా చేయడం సమంజసం కాదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విధంగా చేయడం వల్ల చేపల ద్వారా ఉపాధి పొందే ముదిరాజ్ సామాజికవర్గానికి నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఒక లేఖను రాసారు. ఈ విషయంగా సోమవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి ఈ ఉదంతం పూర్వాపరాలను వివరించారు. గత ఏడాది చెరువులకు సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఈ ఏడాది సరఫరా చేస్తున్నారనే విషయం తన దృష్టికి రావడంతో ఈ విషయంగా అధికారులను ప్రశ్నించానని చెప్పారు. ఈ ఏడాది చెరువులు, కుంటల్లో చేప పిల్లలను విడుదల చేసే విషయంగా రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ %వీవఎశీ చీశీ.జఖీ-జ/2/1/2024 ణణ×చీణ%, తేదీ 15.08.2024 జారీ చేసారని తెలిపారు. ఈ మెమో ప్రకారంగా రాష్ట్రంలో గత ఏడాది సరఫరా చేసిన చేప పిల్లల సంఖ్యలో ఈ ఏడాది 50 శాతం మాత్రమే సరఫరా చేయాలని ఆంక్షలు విధించారని చెప్పారు. దీని వల్ల గత ఏడాది లక్ష చేప పిల్లలు సరఫరా చేసిన చెరువులకు ఈ ఏడాది 50 వేల చేప పిల్లలను మాత్రమే మత్స్యశాఖ అధికారులు సరఫరా చేస్తున్నారని అనిరుధ్ రెడ్డి వివరించారు. తన నియోజకవర్గంలో పెద్దవైన నస్రుల్లాబాద్ చెరువుకు గతేడాది 1.20 లక్షల చేప పిల్లలను ఇస్తే ఈ ఏడాది 60 వేల చేప పిల్లలు మాత్రమే ఇచ్చారని, అలాగే మిడ్జిల్ చెరువుకు గతేడాది 60 వేల చేప పిల్లలను ఇవ్వగా ఈ ఏడాది దాన్ని 30 వేలకు తగ్గించేసారని ఉదహరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తున్న ఈ ఏడాది వర్షాలు సరిగా కురవలేదంటూ ఫిషరీస్ డైరెక్టర్ తన మెమోలో సాకుగా చూపించి చేప పిల్లల సంఖ్యను సగానికి తగ్గించేయడం సమంజసం కాదని విమర్శించారు. దీని వల్ల ఈ ఏడాది చెరువుల్లో చేపల సంఖ్య సగానికి తగ్గి పోతుందని, ఈ చేపల వేటపై ఆధారపడి జీవించే ముదిరాజ్ కుటుంబాల ఆదాయం కూడా సగానికి తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా చేప పిల్లల సంఖ్యను సగానికి తగ్గించేసి, ముదిరాజ్ కుటుంబాల ఆదాయాన్ని తగ్గించడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట కూడా దెబ్బ తింటుందని ఆందోళన వ్యక్తం చేసారు. అందుకే ఈ విషయంగా ముఖ్యమంత్రి కల్పించుకొని చెరువులు, కుంటలకు గత ఏడాది ఏ స్థాయిలో చేప పిల్లలను ఇచ్చారో, అదే స్థాయిలో ఈ ఏడాది కూడా చేప పిల్లలను సరఫరా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ఒక లేఖను రాసారు. ఈ విషయాన్ని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎంకు విజప్తి చేసారు.

# అమరచింతలో ఎస్బిఐ బ్యాంకును ఏర్పాటు చేయాలి

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్బిఐ ఆల్ ఇండియా చైర్మన్ చెల్లా శ్రీనివాసులు శెట్టి కి బిజెపి అమరచింత పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, జిల్లా నాయకులు మేర్వరాజు, నాయకులు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ లు వనపర్తి లో ఎస్బిఐ ఆల్ ఇండియా చైర్మన్ తెల్ల శ్రీనివాసులుశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి అమరచింతలో తప్పకుండా ఎస్బిఐ బ్యాంకును ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు తెలిపారు. అమరచింత మండల కేంద్రంలో ఒకే ఒక బ్యాంకు ఉండడం ద్వారా ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నావని వారు ఆందోళన చెందారు. పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో 50 వేల ఖాతాదారులు ఉన్నారని తెలిపారు. నర్వ, అమరచింత మండలాలకు చెందిన గ్రామాలలోని ప్రజలందరూ అమరచింతలోని యు బి ఐ బ్యాంకులో ఖాతాలు తెరిచి అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్ల నుంచి పట్టణంలో ఒకే బ్యాంకు ఉండడం ద్వారా ఖాతాదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఎస్బిఐ ఆల్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కి విన్నవించినట్లు వారు తెలిపారు. దీనికి గాను ఎస్బిఐ ఆల్ ఇండియా చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి స్పందించి అమరచింతలో తప్పకుండా ఎస్బిఐ బ్యాంకును ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## నిరుద్యోగులపై లాఠీ చార్జీ అమానుషం - బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జీవో 29ను రద్దుచేసి గ్రూప్ -1 మెయిన్స్ రీ షెడ్యూలు చేయాలని శాంతియుతంగా నిరసన తెలిపే నిరుద్యోగులపై ప్రభుత్వం లాఠీచార్జి చేయించడం అమానుషమని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన బీసీ జాగృతిసేన నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ పాలకులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలించాలని అన్నారు.నిరుద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి, గ్రూప్ వన్ పరీక్షనిర్వహిస్తున్నారని మండిపడ్డారు .ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో, బీసీ, ఎస్సీ,ఎస్టీ, అభ్యర్థులు మెరిట్ మార్కులు సాధించి కూడా టీచర్ ఉద్యోగాలు కోల్పోయారని, జీవో 29 అమలుతో వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ఉద్యోగ కల్పనలో మరో మారు రేవంత్ రెడ్డి అన్యాయం చేయడమే లక్ష్యంగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నియంత పాలన సరికాదని, బీసీ,ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగులతో కలిసి ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ జాగృతిసేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు, లింగం పేట్ శేఖర్, జిల్లా నాయకులు కుర్వగడ్డ పల్లి గోపాల్, మహేష్, మల్లె బోయిన్ పల్లి గోపాల్, వెంకటేష్, ధనుష్ పాల్గొన్నారు.

# మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పోస్టులను భర్తీ చేయాలి

### - ఫిర్యాదుల దినోత్సవం గ్రీవెన్స్ డే లో అధికారులకు ఫిర్యాదు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది ఖాళీలను వెంటనే, ఖాళీగా ఉన్న ఇద్దరు స్టాఫ్ నర్స్ లను, ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్, పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. డాక్టర్స్ లేని సమయాల్లో కనీసం ప్రథమ చికిత్స చేయడానికి కూడా ఎవరు లేరు,చుట్టూ ముట్టు ఉన్న గ్రామల వారు తరుచూ వచ్చి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందన్న నమ్మకంతో వస్తున్నారు. డెలివరీ కేసులు, పాము కాటుకు ,యాక్సిడెంట్ కేసులను ప్రథమ చికిత్స అందలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి రోజు ఓపి 100 మంది రొగులు వస్తున్నారు. త్వరగా పోస్టులను భర్తీ చేయాలి . బిజెపి ఆధ్వర్యంలో ఫిర్యాదుల దినోత్సవం గ్రీవెన్స్ డే లో అధికారులకు ఫిర్యాదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్, రమేశ్, బాలు, జంగిలయ్య, బిజెపి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు సీఐటీయు వినతి

**పాలమూరు మేజర్‌న్యూస్:** సెక్యూరిటీ గార్డుగా పనిచేసే నిరుద్యోగుల శ్రమను దోచుకుంటున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ సంస్థల పై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టర్ విజయేందిరబోయికి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో పలు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు నిరుద్యోగులను ప్రైవేటు హాస్పిటల్స్, విద్యా సంస్థలు,పరిశ్రమలు సూపర్ మార్కెట్, హొటల్ లు,మాల్స్ తో పాటు అన్ని రకాల వాణిజ్య సంస్థలో సెక్యూరిటీ గార్డులుగా నియమించి రోజుకు 14 నుంచి 18 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. కార్మిక నిబంధనలకు విరుద్ధంగా నెలకు 6000 వేతనం మాత్రమే ఇస్తూ నెలలో 30 రోజులు పని చేస్తేనే మొత్తం జీతం ఇస్తామని కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. వారాంతపు సెలవులు, పీఎఫ్ ఈఎస్ఐ సదుపాయాలు ఇవ్వకుండా కార్మికులను నిలువునా ముంచుతున్నారని తెలిపారు. సావులు,పెళ్లిళ్లు వంటి అత్యవసర సెలవులు కూడా ఇవ్వడం లేదని వివరించారు. తక్కువ వేతనాలు ఇచ్చి కార్మికులను దోపిడీ చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు పాటించని సెక్యూరిటీ ఏజెన్సీల రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కోరారు. నిరుద్యోగులతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ లపై నా సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెలి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధగాలన్న ఉన్నారు.

## దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్

### - కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి



**పాలమూరు మేజర్ న్యూస్** : దివిటీపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట కమిటీ ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు కడియాల మోహన్, కురుమూర్తి, వర్ధగాలన్న, ఆంజనేయులు మాట్లాడుతూ డివిటిపల్లి డబల్‌బెడ్‌బెడ్‌రూమ్ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు.రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద రోడ్డు మరమ్మత్తు చేయాలని, కొత్తగా వేసిన బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి పైప్లైన్ ద్వారా నీటిని ప్రజలకు అందించాలనికోరారు. మిషన్ భగీరథ ట్యాంకులో మంచినీళ్లు అరకొరగా నింపుతున్నారని,ప్రజలకు నీళ్లు ఇవ్వడంలో తీవ్ర వివక్షత చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.బోరు వేసి 8 నెలలు గడుస్తున్నా ప్రజలకు నీళ్లు అందివ్వడం లేదన్నారు. మిషన్ భగీరథ, విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి కనెక్షన్ ఇప్పించి మోటర్ నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ కాలనీ కి వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్న రైల్వే బ్రిడ్జి కింద ఉన్న అండర్ గ్రౌండ్ రోడ్డు మరమ్మతు చేయాలని కోరారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే డబల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలతో కలసి కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేసి ఆందోళన చేస్తామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో హన్మంతు,చెంద్ర శేఖర్, ప్రకాష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## అయోడిన్ కలిగి ఉన్న ఉప్పునే నిత్యం భుజించాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్** : ప్రతి కుటుంబం నిత్యం వంటకాలలో ఉపయోగించే ఉప్పులో అయోడిన్ కలిగి ఉండాలని, అయోడిన్ కలిగిన ఉప్పునే నిత్యం భుజించాలని లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. ఆలోచన అన్నారు. సోమవారం నాడు ప్రపంచ అయోడిన్ లోపాల రుగ్మతల నివారణ దినోత్సవం పురస్కరించుకొని బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అయోడిన్ ఉప్పు వినియోగం యొక్క ప్రాధాన్యతపై ప్రజా అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల చిన్న పిల్లల్లో చురుకుదనం,మేధాశక్తి లోపించడం శారీరక మానసిక, పెరుగుదల లోపం, గర్భవతులకు మృత శిష్యులు జననం, గర్భం పెరగకపోవడం, గర్భ స్రావాలు, గాయిటర్ వ్యాధి నివారించుటకు అయోడిన్ కలిగిన ఉప్పును తప్పనిసరిగా భుజించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బాలమని ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం, యాదగిరిఅంగన్వాడికార్యకర్తలుఆశాకార్యకర్తలుగ్రామస్తులు పాల్గొన్నారు.

## కురుమల అభివృద్ధికి కృషి చేస్తా

## రాజాపూర్ నూతన పెద్దకుర్వ బోడ శ్రీకృష్ణ

## సెల్వోజీగా సున్నపు శ్రీనివాస్



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కురుమల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని నూతనంగా పెద్ద కుర్వగా ఏకగ్రీవంగా ఎన్నికకాబడ్డ రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన బోడ శ్రీకృష్ణ పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాజాపూర్ మండల కేంద్రంలో పెద్దకుర్వగా పలువురు కురుమ సోదరులు కొనసాగుతూ వస్తున్నారు. మండలకేంద్రానికి చెందిన ఒకరు పెద్ద కుర్వగా కొనసాగుతుండగా ఆదివారం రాత్రి మరికొంతమంది కురుమ పెద్దలు... కురుమ యువకుల సమక్షంలో మరో పెద్ద కుర్వగా ఏకగ్రీవంగా బోడ శ్రీకృష్ణను ఎన్నుకున్నారు. అలాగే సెల్వోజిగా సున్నపు శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నిక కాబడ్డ పెద్ద కురువ శ్రీకృష్ణను, సెల్వోజి సున్నపు శ్రీనివాస్‌ను కురుమ సంఘం పెద్దలు, యువకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు బోడ రాములు, సిరిగే పుల్లయ్య, గజ్జి నర్సింలు, సున్నం మల్లయ్య, కురుమ కులస్తులు సున్నం రాధాకృష్ణ, సున్నం జంగయ్య, సిందం వెంకటయ్య, బోడ లచ్చి, కడాల ఆంజనేయులు, అల్లే యాదయ్య, కడాల శ్రీశైలం, అల్లే రాజు, కడాల వీరేష్, కడాల మహేష్ పలువురు కురుమ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట వైపు రైతులు దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అయిల్ పామ్ పంట సాగు పై సమీక్షించారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం లో 2500 ఎకరాల్లో అయిల్ ఫాం తోటల పెంపకం లక్ష్యం గా నిర్ణయించగా ఇప్పటి వరకు 662 ఎకరాల్లో పరిపాలనా అనుమతులు మంజూరు చేసి 313 ఎకరాల్లో తోటలు నాటారని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ ఫాం కు ప్రోత్సాహం,సబ్సిడీ అంద చేస్తున్నందున లాభ దాయక పంట ఆయిల్ ఫాం వైపు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. వంట నూనె లను మలేషియా,ఇండో నేషియా లాంటి దేశాల నుంచి లక్షల కోట్ల రూ.లు వెచ్చించి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర దేశాల నుండి దిగుమతి, పెట్టుబడి తగ్గించాలంటే తగినంత నూనె పంటలు విస్తీర్ణం పెంచి డిమాండ్ మేర ఉత్పత్తి చేసుకొని ప్రజల అవసరాలు తీర్చేందుకు ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి సారించాలని అన్నారు. బహు వార్షిక పంట,ఆయిల్ పామ్ మొక్కల మధ్య 9 మీ. ల దూరం ఉంటుంది కావున అంతర పంటలుగా పత్తి, వేరు శెనగ,కూరగాయలు, పప్పు దినుసులు పంటల సాగులో ఆయిల్ ఫాం అంతర పంట గా వేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రోత్సాహకంగా మొదటి సంవత్సరం ఎకరాకు 1100 రూ.లు డి.డి కట్టించుకుని 11 వేల రూ.లు విలువ గల ఎకరాకు 57 మొక్కలు సబ్సిడీ గా అంద చేస్తుందని తెలిపారు. మొదటి 4 సం.లు ఎకరాకు 4200 రూ. ల చొప్పున రాయితీ కూడా అంద చేస్తుందని తెలిపారు. డ్రిప్ పరికరాలు ఎకరాకు 24 వేల రూ.లు ఖర్చు అవుతుందని,చిన్న,సన్న కారు బి.సి.రైతులకు 90శాతం సబ్సిడీ,ఎస్.సి.,ఎస్.టి టీ.రైతులకు 100 శాతం సబ్సిడీ తో సరఫరా చేస్తుందని అన్నారు. అయిల్ ఫాం తోటలు నాటిన తర్వాత 4 సం.నుండి ఆయిల్ ఫాం ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. 4 సంవత్సరం ఎకరాకు 4 టన్నులు ఉత్పత్తి రాగా ఖర్చు లు పోను 39 వేల రూ.లు లాభం వస్తుందని,ఆరవ సంవత్సరం నుండి 30 సంవత్సరం ల వరకు ఎకరాకు ఖర్చు లు పోను ఒక లక్షా 14 వేల రూ. ల లాభం వస్తుందని అన్నారు. వానాకాలం సీజన్ లో వరి కోతలు సిద్ధంగా ఉన్నందున కోతలు తర్వాత రెండో పంట వరికి పోకుండా 5 ఎకరాల పై బడి ఉన్న రైతులు ఆయిల్ ఫాం తోటలు నాటాలని సూచించారు. జిల్లాలో ఉద్యాన శాఖ అధికారులు, ప్రీ యూనిక్ ఆయిల్ ఫాం కంపెనీ రైతులకు కావలసిన యాజమాన్య పద్ధతులు, సలహాలు అంద చేస్తుందని,పంట ఉత్పత్తి కూడా ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,ప్రీ యునిక్ ఆయిల్ ఫాం కంపెనీ డిప్యూటీ మేనేజర్ మల్లేశ్వర్ రావు లు పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి : ఎస్ఐ తిరుపాజి

### - బాలానగర్‌లో ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం... - విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ



**బాలానగర్ మేజర్‌న్యూస్:** అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని బాలనగర్ మండల కేంద్రంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపాజీ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ నుంచి మండల ముఖ్య కూడలి వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలొడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. జిల్లాలోని పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదుకుంటామన్నారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతలు నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, దస్రు నాయక్, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు నర్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక



**నర్వ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో నర్వ ఉన్నత పాఠశాలకు చెందిన 5 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు నారాయణ పేట జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి.ఇ.టి గోపాలం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుండి 6వ తేది వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. అద్భుతమైన క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన %జ%.స్వప్న, %ఖ%.శిరీష,%=%. అశ్విని, %వీ%.మహేష్, ప్రవళికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు %చీ%.రామకృష్ణ అభినందించారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి చదువు తో పాటు ఆటలు కూడా అవసరం అని ఆయన అన్నారు. విద్యార్థులలో గల అసమాన ప్రతిభను వెలికితీసి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేల కృషి చేసిన పి.డి స్వరూప ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు %చీ%.రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, మన్యం, రఘు, రాజు, మల్లేష్, శ్రీనివాసులు, శ్రీశైలం, ప్రకాష్, మురళి ప్రసాద్, పి.డి. స్వరూప,స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ వ్యాపారస్తుల సమస్యలపై వినతి పత్రం అందజేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో ఆల్ మర్చంట్ అన్ని వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తరపున పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, బాల్చేడ్ మల్లికార్జున్ లకు పట్టణంలో ఉన్న వ్యాపారస్తులంతా కలిసి వ్యాపారస్తుల సమస్యలపై మెమోరండం ఇవ్వడం జరిగింది. పట్టణంలో రాజస్థానీ వ్యాపారులు మనఅడ్డలకు వచ్చి వ్యాపారం నడుస్తున్న షాపులకు కిరాయి, అడ్వాన్సులు ఎక్కువ ఇస్తామని మన మక్తల్ లోకల్ వ్యాపారస్తుల జీవనోపాధిపై పొట్ట కొడుతున్నారని, అలాంటి వాటిని కట్టడి చేయాలని రాజస్థానీ వ్యాపారాలను ఇంతకుముందు గతంలో ఆల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారంతా కలిసి చేసిన తీర్మానంలో ఉన్న పాత షాపులు మినహా, మిగతా వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ పట్టణ వ్యాపారస్తులంతా ముక్తకంఠంతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఎల్ యన్ శ్రీనివాస్, రావుఫ్, అనిల్ కుమార్, శ్రీనివాస్ రావ్, నాగరాజ్, రాము గౌడ్, నరేష్, విజయ్, నాగేష్, పవన్, నర్సింహా, అన్ని వ్యాపార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, అన్ని వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ మరణ బెదిరింపు చేసిన బుద్ధాదిత్య మొహంతిపై ఫిర్యాదు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో రాహుల్ గాంధీ పై మరణ బెదిరింపు పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్ గారి ఆదేశానుసారం , లోకసభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బుద్ధాదిత్య మొహంతి మరణ బెదిరింపులు చెయ్యడం పై అయిజ పోలీస్ స్టేషన్ లో బుద్ధాదిత్య ఫేస్‌బుక్ పోస్ట్‌పై వెంకట్ ఫిర్యాదు చేసారు,సామాజిక మధ్యమాలలో అక్కడ అతను శ్రీ రాహుల్ గాంధీ జీకి మరణ బెదిరింపులు జారీ చేశాడు. ఈ పోస్ట్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను కీర్తిస్తూ హింసను ప్రేరేపిస్తుంది. ఇటువంటి బెదిరింపులు ప్రజల భద్రతకు మరియు శ్రీ రాహుల్ గాంధీ జీ భద్రతకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయి. ఆన్‌లైన్ బెదిరింపులు నిజమైన హింసగా మారాయని మరియు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకున్నట్లు గత సంఘటనలు చూపిస్తున్నాయి. బుద్ధాదిత్య మొహంతిపై తక్షణమే చర్య తీసుకోవాలని మరియు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎస్ ఐ విజయ్ కుమార్ ని కోరారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నీలమ్మ (58) అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, మాలగల చంద్రయ్య, కావాలి రాజు ,పోలేపల్లి నర్సిములు నర్సింగరావు మాజీ వార్డ్ మెంబెర్ కాకర్జలా నర్సిములు,కాకర్జలా సత్యం పోలేపల్లి చంద్రయ్యబుర్ర అనిల్ కుమార్ యం. నర్సిములు అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గుర్రంకాడి రవి బి ఆర్ యస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రిన్సిపాల్ మద్దిలేటి



**నవాబుపేట మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని యన్మన్ గండ్లలలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రిన్సిపాల్ మద్దిలేటి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థలకు వేరువేరుగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని ,ప్రధానంగా బాలికల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు.నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని దీంతో బాలికలకు ఇబ్బందులు తొలిగినట్లు అవుతుందన్నారు.ఈ కార్యక్రమం పట్ల కళాశాల విద్యార్థులు,బోధన,బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రం అయోడిన్ పై అవగాహన సదస్సు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** ప్రపంచఅయో డిన్ లోప రుగ్మా తల నివారణ దినోత్సవం లో భాగంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యు రాలు కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఉప్పు లో ఐఓడిన్ లేకపోవడం వల్ల వచ్చే వ్యాధులు మృత శిశువు జననం, తక్కువ మానసిక మరియు శరీర పెరుగుదల, గర్భ స్రవం, సంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి, థాయిరోయిడ్ మొదలైన వ్యాధులు గురించి అవగాహనా కల్పించడం జరిగింది. ఉప్పు లో ఐఓడిన్ కపోతే ఆ ఉప్పు వాడటం వలన గర్భిణీ స్త్రీ లకు గాయెటర్ వ్యాధి పుట్టినపిల్లలు బుద్ధి మద్యం తో పుడతారు మరియు మెదడు ఎదగక పోవడం లేకపోవడం పిల్లలు పుడతారు కాబట్టి ఐఓడిన్ ఉన్న ఉప్పు నే వాడాలని వివరించడం జరిగింది ఇట్టి అవ గహన కార్యక్రమం లో వెంకటేష్ సూపర్ వైజర్, కిష్టమ్మ సూపర్ వైజర్, వెంకట్ రాంరెడ్డి ఫార్మాసిస్ట్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు రోగులకు అవగాహనా కల్పించడం జరిగింది.

## పోలీసు అమర వీరులకు నివాళులు



**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** పోలీసుల స ం స్మ ర ణ ది నో త్స వ ం సందర్భంగా సోమ వారం ఏ ఎస్సై అరుణ్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది అలాగే గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ గా భవాని గుడి దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు అక్కడ భారీగా జోహార్ జోహార్ పోలీసు అమరవీరులకు అంటూ నినాదాలు చేశారు. అక్కడినుండి భారతీయ స్టేట్ బ్యాంకు దగ్గరికి అక్కడ %ూూ×% అరుణ్ కుమార్ మాట్లాడతూ చైనా-భారత్ యుద్ధ సమయంలో ఎంతో మంది పోలీస్ లు అమరులయ్యారన్నారు శాంతి భద్రత బాగుండాలంటే పోలీస్ లు ఎంతో కష్టపడాలని ఆయన తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించండి

### - పెండింగ్ వేతనాల కోసం దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికులకు బి.ఆర్.ఎస్ మద్దతు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ శానిటేషన్ కార్మికులుగా,వాటర్ వర్కర్స్,డ్రైవర్లుగా పనిచేస్తున్న 17మంది కార్మికులు 9నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికుల శిబిరాన్ని బి.ఆర్.ఎస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,కౌన్సిలర్ల్యా నాగన్న యాదవ్, కంచె.రవి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు సకాలములో చెల్లించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. చేసిన పనికి వేతనాలు అడిగితే వారిలో చీలికతెచ్చి భయభ్రాంతులకు గురిచేయడం పద్ధతి కాదని అధికారులు,పాలకులు వెంటనే స్పందించి చర్చలు జరిపి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు బి.ఆర్.ఎస్ నాయకులు అందుబాటులో ఉన్న శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రెడ్డిని సంప్రదించగా వారిని దినసరి కూలీలుగా తీసుకున్నామని పనిచేసిన వారికి జీతాలు చెల్లించమని పైఅధికారులకు నివేదిక ఇచ్చామని నిర్ణయం తీసుకోవాల్సింది కమిషనర్ అని అన్నారు. కార్మికులతో చర్చలు జరిపి దీక్ష7 విరమింపజేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్,స్టార్.రహీమ్,సూర్యవంశపు.గిరి,యుగంధర్ రెడ్డి, వజ్రాల రమేష్ నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ వున్నారు.

## ప్రతి ఒక్కరు అయోడిన్ ఉప్పునీరూ ఉపయోగిస్తూ ప్రతిరోజు 5 మిల్లీగ్రామ్ ల ఉప్పు తీసుకోవాలి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** సోమవారం ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఉమెన్స్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ నందు జయచంద్ర మోహన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థినిలందరికీ అయోడిన్ వలన కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. అయోడిన్ లోపము వలన శరీరం లోపల హార్మోన్ల బ్యాలెన్స్ దానివల్ల ఆడపిల్లలలో రుతుక్రమంకి రాకపోవడం, బరువు పెరగడం చర్మం పొడి బారడం, జుట్టు రాలడం, గర్భం ధరించలేకపోవడం, చురుకుగా పనిచేయలేకపోవడం , తీవ్ర దశలో గొంతు సంబంధమైన గాయతర్ వ్యాధి రావడం జరుగుతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు అయోడిన్ ఉప్పునీకు ఉపయోగిస్తూ ప్రతిరోజు 5 మిల్లీగ్రామ్ ల ఉప్పు తీసుకోవాలి. ప్రతిరోజు సాధారణ వ్యక్తికి 150 మైక్రో గ్రాముల అయోడిన్ అవసరమవుతుంది. అయోడిన్ అనునది ముల్లంగి, క్యాబేజీ, కాలిఫ్లవర్, కర్ర పెండలం, చిలకడదుంప, ఆవాల యందు ఎక్కువగా ఉంటుంది. వంట పూర్తయిన తర్వాత మాత్రమే అయోడిన్ ఉప్పును వంటల యందు కలపాలి. ఈ ఊప్పును మూత ఉన్న డబ్బాలో పెట్టి గాలి తగలకుండా పొడి ప్రాంతంలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ,డాక్టర్ విద్య రాణి ఎంత సూపర్వైజర్ , జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండ, మహేశ్వర చారి పాల్గొనడం జరిగింది.

## గ్రామీణ వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించిన వైద్య సేవకుల సంఘం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీసాయి బాబా ఆలయ ఆవరణలో సోమవారం జిల్లా గ్రామీణ వైద్య విజ్ఞాన సజస్సు గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశోద కేర్ హాస్పిటల్ డాక్టర్ ప్రీతి రెడ్డి, డాక్టర్ రవీందర్ లకావత్ డాక్టర్ సాయి చందర్ మల్లాది , డాక్టర్ శ్రీనివాస్ చౌహాన్ ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్లు మాట్లాడుతూ.. సీజన్ వచ్చే వ్యాధులపై అవగహన కల్పించి . ప్రథమ చికిత్స గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే లింకుల గూర్చి బీపీ షుగర్ థైరాయిడ్ కీళ్ల నొప్పులు గుండెకు సంబంధించిన వ్యాధుల గురించి తెలియజేయడం జరింది. ఇట్టి కార్యక్రమానికి ఆధ్యక్షత వహించిన అద్యస్తులు . నర్సింగ్ రావు ఆర్షిద్ ప్రధనకర్యదర్శి జమీర్ భాష , ఖాసిం , వెంకటరాములు , మనోహర్లాల్ చింతలయ్య రఘు సత్య కుమార్ శ్రీనివాస్ నారాయణ హుస్సేన్ పాషా మహిళా అధ్యక్షురాలు సబితా నాగమణి మంజుల ఆర్ఎంపి ఆర్ఎంపి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## వ్యవసాయ సహకార సంఘం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి




**గండీడ్ మేజర్ న్యూస్:** ఉమ్మడి గండీడ్ మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరుగుతున్న అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు సోమవారం సహకార సంఘం కార్యాలయాన్ని మూసి ఆందోళన చేశారు.వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి అనే వ్యక్తి ఆర్మీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ఆయన ప్రమేయం లేకుండానే సొసైటీ సిబ్బంది అతనిపై బ్యాంకులో లోను తీశారు. ఆయన బ్యాంకుకు రుణం బాకీ ఉన్నట్లు సొసైటీ సిబ్బంది నోటీసులు అందజేయడంతో ఆయన గత కొన్ని రోజుల నుండి ఆందోళన చేస్తూ సొసైటీ సిబ్బందిని నిలదీయడంతో తిరుపతి రెడ్డి కి సంబంధించిన లోను డబ్బులను సహకార సంఘం సిబ్బంది కట్టారు.నంచర్ల గ్రామానికి చెందిన బోయిని చంద్రయ్య గతంలో తీసుకున్న 6 వేల రూపాయల రుణం పూర్తి అయినట్లు రైతు దగ్గర సంతకాలు తీసుకొని మళ్లీ ఆయనకు తెలువకుండానే 26 వేల రూపాయల లోను ఉన్నట్లు ఆయన కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చారు.ఆయన 2022 సంవత్సరంలో చనిపోయాడు కానీ ఆయనకు సంబంధం లేకుండానే లోను తీసుకున్నారు. చనిపోయిన వ్యక్తిపై రుణం ఎలా రెన్యువల్ చేశారని ఆయన కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. ఇలాంటి ఘటనలు గండీడ్ మండల వ్యవసాయ సహకార సంఘంలో ఎన్నో జరిగాయి. అమాయకపు రైతులను ఆసరాగా చేసుకుని రైతులకు ఇచ్చిన రుణం కంటే ఎక్కువ మొత్తంలో రాసి అవకతవకలకు పాల్పడిన ఘటనలు మరెన్నో ఉన్నాయి. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళన చేశారు.రైతులకు మద్దతుగా మహమ్మదాబాద్ మండల బిజెపి అధ్యక్షులు కురువ కృష్ణ ఆందోళనలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక




**నారాయణ పేట ప్రతి నిధి మేజర్ న్యూస్ :** మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్ గా బండి శివరాం రెడ్డినారాయణ పేట జిల్లా మున్నూరు కాపు సంఘం కన్వీనర్ గా నారాయణ పేట కు చెందిన బండి శివరాం రెడ్డి, కో కన్వీనర్ గా ఆ సూతారి సత్యరఘుపాల్ రెడ్డి లు నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్ లో పట్టణ అధ్యక్షులు శీళ్ళ శ్యాం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర నాయకులు మున్నూరు జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కొండా పురుషోత్తం రెడ్డి లు హాజరయ్యారు. జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ లతో పాటు అడహక్ కమిటీ సభ్యులుగా యంకి హన్మంతు రెడ్డి, బండి లక్ష్మీకాంత్ రెడ్డి, గట్టు విజయ్ కుమార్, కే.వెంకట్ రెడ్డి, సుతారి రాం రెడ్డి, ఆకుతోట వెంకట్ రెడ్డి, ఆయనగేరి సంతోష్ కుమార్, వారధి నవీన్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ అడహక్ కమిటీ జిల్లాలో పర్యటించి సభ్యత్వ నమోదు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు మున్నూరు జయపాల్ రెడ్డి, జిల్లా నాయకులు కొండా పురుషోత్తం రెడ్డి లు తెలిపారు. ఆ తర్వాత పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

## పత్తి కొనుగోలు సెంటర్‌ను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

### - యువరైతు గౌని శ్రీనివాస్ ముదిరాజ్



**ధన్వాడ మేజర్‌న్యూస్:** ధన్వాడ మండలంలో అన్ని గ్రామంలో వ్యవసాయదారులు పత్తిని పండించారు అకాల వర్షానికి పత్తి వేసిన రైతులు నష్టపోయారు మిగిలిన పత్తి అన్న అమ్ముదామంటే ప్రభుత్వం సిసి సెంటర్లు ప్రారంభించలేదు రైతులు పండించిన పంటను ప్రవేట్ మిల్లర్లకు కొందరు దళారులు ప్రైవేటుగా తూకం చేసుకుంటున్నారు 6000 5000ల రూపాయలకు తీసుకుంటున్నారు రైతులు నష్టపోతున్నారు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పత్తి సిసి సెంటర్ ను ప్రారంభించాలి అధికారులు ప్రతి పత్తి మిల్లర్ దగ్గరకు వెళ్లి తూకం కాంటాను పరిశీలించాలి రైతులకు న్యాయం చేయాలి ప్రతి మండలంలో పత్తి సిసి సెంటర్ ను ప్రారంభించాలని రైతుల తరపు నుండి గౌని. శ్రీనివాస్ ఒక రైతుగా కోరుచున్నాడు. తేదీ : 23-10- 2024 రోజునాడు ధన్వాడ రైతు వేదిక దగ్గర రైతుల తరపు నుండి నిరసన కార్యక్రమం చేపడతాం అని గౌని శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట ప్రతి నిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమా నికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకుసూచించారు. ప్రజావాణి సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తో పాటు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్. డి. ఓ. మధు మోహన్ లకు విన్నవిస్తూ సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ ఉపాధ్యాయుని సన్మాంచిన అంబేద్కర్ సంఘం నాయకులు



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగం రావడం సంతోషం అంటూ అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు అశోక్ పెద్దింటి శీను నరేష్ ఆత్మీయంగా నూతన యువ ఉపాధ్యాయున్ని అఖిల్ ను సంఘం తరఫున సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక ముందు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చినా కూడా యువకులు సన్నద్ధంగా ఉండి మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవాలన్నారు దళిత బహుజనులు ఇలాగే ముందుకు సాగాలన్నారు కార్యక్రమంలో మండల యువకులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని అమ్మపల్లి గ్రామనీ కి చెందిన కుంటి శివప్ప. సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్ల ఇసుకను డంపు చేసినందుకు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇసుకను సీజ్ చేసినట్లు మాగ నూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీశైలం తెలిపారు. ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులతో ఇసుకను తీసుకువెళ్లాలని ఎలాంటి అనుమతులు పత్రలు లేకుండా ఇసుకను తరలిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయబడుతుందన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 80. మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కోయిల్ కొండ మండల ప్రజా వాణిలో పాల్గొన్న కలెక్టర్ తొలుత కోయిల్ కొండ మండలం లో ఎం.పి.డి. ఓ కార్యాలయం లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రజా వాణి కార్యక్రమం లో ఆయా శాఖలకు చెందిన అధికారులు అందరు హాజరు కావాలని,మండల ప్రజా వాణి లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం - జిల్లా కలెక్టర్ బి.ఏం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** దేశ రక్షణ, శాంతి భద్రతల కోసం విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరుల త్యాగాలు ఎప్పటికి చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ బి.ఏం.సంతోష్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో అమరవీరుల స్తూపం వద్ద జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంద్భంగా జిల్లా కలెక్టరు సంతోష్ మాట్లాడుతూ దేశరక్షణలో శాంతి భద్రత, సమాజ సంరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలు ఎప్పటికి చిరస్మరణీయం అని, వారి త్యాగాలకు గుర్తుగా ఈ రోజు వారిని స్మరించుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ అమరుల త్యాగాలను కొనియాడారు. విధి నిర్వహణలో భాగంగా ఈ సంవత్సరం 214 మంది వీరయోధులు అమరులైనట్లు తెలిపారు. మన రాష్ట్ర%శీ%లో గతంలో కూడా తీవ్రవాదుల చేతుల్లో వ్యాస్, కృష్ణప్రసాద్, పరదేశీనాయుడు, ఉమేశ్ చంద్రతో పాటు ఎందరో సంఘ విద్రోహ శక్తులతో చేసిన పోరాటంలో అమరులు అయ్యారని అన్నారు. పోలీసులు సమాజం కోసం ప్రజా రక్షణ కోసం అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరమని, పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, డి.ఎస్.పి.లు సత్యనారాయణ, నరేందర్ రావు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీయూ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ :** సోమవారం పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఆచార్య శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉపకులపతి మాట్లాడుతూ ,పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని, ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యేకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజుకుమార్, అదనపు పరీక్షల నియంత్రణధికారులు విజయలక్ష్మి,శాంతి ప్రియ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్ర కిరణ్, ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నూర్జహాన్, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్, పీజీ సెంటర్ల ప్రిన్సిపాల్స్ డాక్టర్ మార్పులోనియస్, డాక్టర్ చవ్వా వెంకటరెడ్డి, డాక్టర్ భగవంతు రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంకం భాస్కర్,ప్రొఫెసర్ జైపాల్ రెడ్డి,వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ కుమారస్వామి,డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ పుష్పలత, డా శ్రీధర్ రెడ్డి, డా వెంకట రాఘవేంద్ర,డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జంగం విశ్వనాథ్, అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు సూపరెంటెంట్ రవీందర్,అధ్యాపకులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ భూమయ్య డాక్టర్ వెంకటేష్, సుదర్శన్ రెడ్డి డాక్టర్ సోమేశ్ డాక్టర్ విజయభాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ రుగ్మతలపై సమీక్ష సమావేశం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.పి హెచ్ సి వైద్య ఆరోగ్య సిబ్బందికి , వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలకు " అయోడిన్ రుగ్మతలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్ మై మాట్లాడుతూ అయోడిన్ కలిగిన ఉప్పుని వాడాలని,అయోడైజ్డ్ ఉప్పు వలన లాభాలను తెలిపారు. మంచి శారీరక మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుతనం, ఉత్సాహం, మంచి జ్ఞాపకశక్తి కలిగి ఉండటం, సంగ్రహణ శక్తి పెరగడం, సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల, చదువుల్లో వయసుకు తగ్గ ప్రతిబను చూపడం.వంటి లాభాలు ఉంటాయని,అయోడైజ్డ్ ఉప్పు వాడకపోతే కలిగే నష్టాలు వివరించారు. గర్భ స్రావం, మృత శిశువు జననం, గొంతు వాపు గాయిటర్,అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, చెవిటితనం మూగ తనం, బుద్ధి మాంధ్యత, చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించలేకపోవడం వంటి నష్టాలు కలుగుతాయని, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎమ్ లకు మరియు ఆశా కార్యకర్తలకు తెలిపారు. మిగతా ఎన్సిడి ప్రోగ్రాం లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, ఎన్ సి డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సి హెచ్ ఓ ఆనందయ్య, సూపర్వైజర్లు నర్సింలు, సుజాత, ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**దరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సభ్యత్వాల జిల్లా ప్రభారి బొక్క బాల్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన చూసి గ్రామాలలో ప్రజలే స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాలు తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని అన్నారు.బిజెపి సభ్యత్వాలు ప్రతి బూతులలో ఎవరు ఎక్కువ చేస్తే వాళ్లకు భవిష్యత్ లో మంచి పదవులు పొందే అవకాశం ఉంటుందని అన్నారు.గత 30 ఏళ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఉన్న గ్రామాల అభివృద్ధి పట్టించుకోలేదు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు నరేంద్ర మోడీ గ్రామాలను పట్టణాలను దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ నేడు బిజెపి ప్రభుత్వం పై ఎవరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎవర్ని బరిలో నిలిపిన గెలిచేది బిజెపి ప్రభుత్వం రాబోయే రోజుల్లో కూడా గ్రామాలకు పట్టణాలకు దేశ అభివృద్ధికి సేవ చేయడానికి ముందంజలో ఉన్న వ్యక్తి ఎలాంటి అవినీతి లేకుండా పాలన అందిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం కాబట్టి రాష్ట్రంలో స్థానికంగా వచ్చే ఎలక్షన్లలో సర్పంచ్ ఎంపీటీసీ మరియు మునిసిపాలిటీలలో కాషాయం జెండా కచ్చితంగా ఎగరవేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవా దాస్, మండల అధ్యక్షుడు అనిమి రెడ్డి, మరియు దరూర్ కిష్టన్న, బిజెపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం రోజు అలంపూర్ మున్సిపాలిటీలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఇన్చార్జి ఎంపీడీవో పద్మావతి ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్పు క్రీడలు నిర్వహించాలని చెప్పడంతో గ్రామాలలో ప్రత్యేకంగా క్రీడలను ఏర్పాటు చేసి కోకో, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ ,ఫుట్బాల్, అథ్లెటిక్స్, క్రీడలను గ్రామాలలో నిర్వహించి వాటిలో గెలుపొందిన వాటిని ఎంపిక చేసి అక్టోబర్ 21 నుండి 24వ తేదీ వరకు గ్రామాలలో ఒక టీమును మండలానికి ఎంపిక చేసి మండలంలో జరిగే పోటీలలో పాల్గొనే విధంగా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు మండలంలో జరిగే మండల స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా ఆయా గ్రామ కార్యదర్శులు స్పెషల్ అధికారులు శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మంజుల, ఎంఈఓ అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
22 అక్టోబరు 2024

## పేటలో అయోడిన్ ర్యాలీ



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ ట్రైనీ కలెక్టర్ గరిమనారుల, డిఎంఎచ్ఓ సౌభాగ్య లక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోడ యిజుడు ఉప్పు ను మాత్రమే వాడాలని సూచించారు. మానసిక ఆరోగ్యం, మంచిపెరుగుదల, చురుకుదనం, ఉత్సాహం, జ్ఞాపక శక్తి,సంగ్రహణ శక్తి పెరుగుతుందని అన్నారు. అయోడిన్ లోపిస్తే గర్భస్రావం, మృత శిశు జననం, గొంతువాపు, మరగుజ్జు, చేవియితనం, బుద్ధిమాంద్యం సంభవిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాఘవేందర్ రెడ్డి, భిక్షపతి, వసంత, బాలాజీ, మల్లికార్జున్, ప్రకాష్, శివకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పికి అభినందనలు తెలిపిన నందు నామాజీ



**నారాయణపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీసు దినోత్సవం సందర్భంగా నారాయణపేట ఎస్పి యోగేష్ గౌతం ను సోమవారం బార్ అసోనియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ ఎస్పి కార్యాలయంలో కలిసి మొక్క అందించి పోలీసు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రజా సేవలో అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివి చిరస్మరణీయమనీ కొనియాడారు.

## పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** కాన్ కుర్తి, క్యాతనపల్లి, ఉద్మాలగిద్ద గ్రామాలలో పశువుల లో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. తెల్ల జాతి పశువులు 519 నల్ల జాతి పశువులు 105 మొత్తం 624 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు,రైతులు సిబ్బంది డా. శ్రీనివాస్ మండలపశు వైద్యాధికారి, త్రివేణి వెటర్నరీ అసిస్టెంట్, గోపాలమిత్ర లు నర్సింలు, గుండప్ప, వెంకట్రాములు, హరిక్రిష్ణ, లాలప్ప, కనకప్ప, భీంశప్ప పాల్గొన్నారు.

## వరి కొనుగోలు పై రైతులకు అవగాహన



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కొనుగోలు పై ఏ ఈ ఓ లు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు వరి కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సన్న రకం గుర్తించుటకు వాడే మైక్రో మీటర్ పై అవగాహన గింజ పొడవు వెడల్పు గుర్తించి వాటి నిష్పత్తి ద్వారా నిర్ధారణ జరుగుతుందని అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగరాజ శిరీష అంజనమ్మ ప్రకాష్ లోకేశ్వరి పిఎసిఎస్ అధికారులు ఏపిఎం చంద్రకళ ఐకెపి బుక్కుకి పర్సు ఉన్నారు.

## వాలీబాల్ పోటీకి ఎంపికైన విద్యార్థిని అభినందించిన కేపిఎస్ స్కూల్ చైర్మన్ రాజా వర్ధన్ రెడ్డి




**కొత్తకోట మేజర్ న్యూస్ :** జిల్లాస్థాయి అండర్ 14 బాలికల వాలీబాల్ పోటీల్లో కొత్తకోట పీపుల్ స్కూల్ విద్యార్థిని సాయి రుత్విక ఎంపికైన సందర్భంగా సందర్భంగా కెపిఎస్ స్కూల్ చైర్మన్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి , ప్రిన్సిపల్ కృష్ణవేణి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా కెపిఎస్ స్కూల్ చైర్మన్ రాజా వర్ధన్ రెడ్డి విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జోనల్ పోటీలకు ఎంపిక అయ్యేలా మంచి ఆటను కొనసాగించి రాష్ట్రస్థాయి.. జాతీయస్థాయిలో రాణించేలా ఉత్తమ ప్రతిభను కనబరచాలన్నారు. ప్రస్తుత సమాజంలో అన్నిటిలోనూ ముందంజలో ఉన్నారని గుర్తుంచుకొని బాలికలు బాలురకు ఏమాత్రం తీసిపోకుండా క్రీడారంగంలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శి విజయ డంక మోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ స్కూల్ చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి , ప్రిన్సిపల్ కృష్ణవేణి, స్కూల్ విద్యార్థిని సాయి రుత్విక ఉన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా




**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు ,ఏడు నెలలుగా వేతనాలను పెండింగ్లో ఉంచడం దారుణమని విమర్శించారు. కార్మికులు పస్తులతో పని చేయించడం సమంజసం కాదని అన్నారు. పెండింగ్ ఉన్న వేతనంలో వెంటనే ఇవ్వకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, జీవో నెంబర్ 51 నీ వెంటనే రద్దు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కారోబార్ బిల్ కలెక్టర్కు ప్రత్యేక హోదా కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికుల రెండు సంవత్సరాలుగా పెండింగులు ఉన్న యూనిఫాములను వెంటనే విడుదల చేయాలని అపరిశుభ్రతలో పనిచేస్తున్న కార్మికులకు సబ్బు నునేలు ఇవ్వాలని వారాంతపు సెలవులను అమలు చేయాలని తదితర డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని ఎంపిడిఓ కు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు భరత్ సీపీఎం మండల నాయకులు నర్సింహా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్ ఉపాధ్యక్షులు వెంకటప్ప, ఆశప్ప, అంజప్ప, భీమప్ప, హరీష్ ,హనుమంతు, తాయప్ప ,కొండయ్య, ఆమ్రప్ప, రాజేష్ సాయప్ప మారెప్ప, కిష్టప్ప, తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కోడంగల్‌లో అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నా బిఆర్ఎస్ నాయకులు



**మద్దూరు మేజర్‌న్యూస్:** కొడంగల్ నియోజకవర్గంలోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న అభివృద్ధిని చూసి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం బిఆర్ఎస్ నాయకుల మీద ధ్వజమెత్తారు పట్నం నరేందర్ రెడ్డి 10 సంవత్సరాలు అధికార పార్టీలో ఉన్న ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మండిపడ్డారు 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని పది నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారాని ఆయన అన్నారు నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ 69 జీవో గాని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గాని కొత్త మండలాలకు జూనియర్ కళాశాలలు గాని, ప్రతి మండలం నుంచి మరొక మండలానికి డబుల్ రోడ్డు గాని గ్రామాల్లో సిసి రోడ్లు గాని ఇవన్నీ నరేందర్ రెడ్డి కి కనిపిస్త లేవా అని ఎద్దేవ చేశారు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీని గానీ ఇష్టానుసారంగా మాట్లాడితే బీఆర్ఎస్ నాయకుల భరతం పడతామని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు బీఆర్ఎస్ నాయకులకు ధర్నా చేయడానికి కూలీలను పిలిపించి ధర్నా చేశారని ఆరోపించారు, అదేవిధంగా రైతు రుణమాఫీ కానీ వారికి తప్పకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వస్తుందని అన్నారు రైతు భరోసా కూడా త్వరలో వస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నప్ప, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, షేక్ మిరాన్, తిరుపతి రెడ్డి, తిమ్మరెడీ, గొల్లగడ్డ క్రిష్ణయ్య,పార్థివ నందిగామ శ్రీనివాస్ రెడ్డి, నిలారెడ్డి, ఎక్కమెడ్,రాజు, బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారి ప్రభు వినయ్‌ని కాపాడుతున్నదెవరు?

- ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా...చర్యలు తీసుకోవటానికి భయమెందుకు?
- అక్రమార్కులకు సహకరిస్తున్న ఎక్సైజ్ కమిషనర్
- ఆమ్యామ్యాలు తీసుకున్నారా...లాలూచీ పడ్డారా
- రేపటిలోగా అతడిని సస్పెండ్ చేయాలి
- లేనిపక్షంలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తాం
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ గారి అవినీతి అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా కూడా అతడిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. సోమవారం నాంపల్లి లోని ఆబ్కారి భవన్ ముందు ఆయన మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్ మరియు ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసి 17 రోజులైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా అతడిని ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సర్వీస్ రిజిస్టరులో పదవ తరగతి సర్టిఫికేట్ ప్రకారం పుట్టినతేదీ 06.06.1964 వుందని , ఆధార్ కార్డులో మాత్రం ఉద్దేశపూర్వకంగానే తేది 06.06.1969 కి మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తతంగమంతా ప్రస్తుత ఎక్సైజ్ కమిషనర్ గారి సహకారంతోనే జరిగిన్నట్టు తెలుస్తుందన్నారు.ప్రభు వినయ్ బిసి కులంలో పుట్టి క్రిస్టియనుగా మారి ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని, ఆతరువాత క్రిస్టియానిటి మతం తీసుకున్న వారు తమ తమ కులానికి వెళ్ళటానికి అవకాశం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఘర్ వాపసి స్కీం కింద బిసి కులంలోకి వెళ్లకుండా నిభందనలకు విరుద్ధంగా ఎస్సిగా మార్చుకుని, నిజమైన ఎస్సీ సోదరులకు అన్యాయం చేశాడన్న అరోపణలు కూడా అతనిపై ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి విధుల్లో చేరాక అతడి కులం మార్చుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. మంగళవారం లోగా అతనిని సస్పెండ్ చేయడంతో పాటు ఒక నిజ నిర్ధారణ కమిటీ వేసి అతడి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో ఎల్లుండి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తామని, అప్పుడు ఆయనతో పాటు ఆయనకు సహకరించిన వారి బండారం మొత్తం బట్టబయలు అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు బడే సాబ్, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, సాయిబాబా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేకపోయింది : బీరం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డాడు. బీరం మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో ఒక లక్ష రూపాయల రుణమాఫీ కూడా రైతులకు సరిగా మాఫీ చేయడం చేతగాని ఈ టీఆర్ఎస్ నాయకులు రాష్టం లో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా తరువు పేరుతో కిలోల చొప్పున కటింగ్ చేసి రైతులను నిండా ముంచింది బిఆర్ఎస్ నాయకులు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో శ్రీ రంగాపూర్ మండలం కు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టి ఇవ్వలేని టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడి పది నెలలు కావస్తున్న సందర్బంలో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, వంట గ్యాస్ 500/ రూపాయలకు ఇచ్చి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికెషన్లు ఇచ్చి, గత ప్రభుత్వం చేసిన 7 లక్షాల కోట్ల అప్పులకు నెల నెల 200 కోట్ల వడ్డీలు కట్టుకుంటూ ప్రతినెలా 1 వ తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇచ్చుకుంటూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తున్న తీరును చూసి టిఆర్ఎస్ నాయకుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని శ్రీ రంగాపూర్ మండలం లో ధర్నా చేయడం విడ్డురంగా వుంది.

## సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామం లోని చెరువులో చేప పిల్లల వదిలే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై చెరువులో చేప పిల్లలను వదిలారు, అదేవిధంగా తాండ్ర గ్రామంలో ని ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీ లపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, ఇప్పటికే ఐదు హామీలు అమలవుతున్నాయని గుర్తు చేశారు, పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని ప్రతిపక్షాలు ఎన్ని ప్రలోభావాలకు గురిచేసిన ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ తోనే ప్రజలకు సమ న్యాయం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల రాములు, రవీందర్, రాకేష్, జమ్మల శ్రీకాంత్, కడారి సంతు యాదవ్, రమ కాంత్ రెడ్డి, బొమ్మ ఆంజనేయులు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## తిరుమలలో మాకు ప్రాధాన్యత లేదా ?

### - టిటిడి బోర్డు పై మండిపడిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** తెలంగాణలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి వచ్చిన ఆంధ్ర ప్రజాప్రతినిధులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న గౌరవం ఆంధ్రాలోని తిరుమలకు విచ్చేసే తెలంగాణ నాయకులకు దక్కడం లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం తిరుమల దర్శనానికి వెళ్లిన ఆయన టిటిడి వారి వ్యవహార శైలిపై మీడియా సమావేశం నిర్వహించి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల లెటర్లను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమలలో తెలంగాణ నాయకుల పై ఎందుకు అంత చిన్నచూపు అని ప్రశ్నించారు. ఏపీ నేతలు తెలంగాణలో వ్యాపారాలు చేసుకోవట్లేదా అని వ్యాఖ్యానించారు. ఏపీనేతలని తెలంగాణకు రావద్దంటే పరిస్థితి ఏంటని అన్నారు. తిరుమలలో తెలంగాణ నాయకులకి ప్రాధాన్యత ఇవ్వకపోతే కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా వేదికగా ఆయన మాట్లాడిన తీరు రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో హల్చల్ సృష్టించడం గమనార్హం. తెలంగాణ ప్రజలకు ప్రజాప్రతినిధులకు తిరుమలలో సరైన గౌరవం దక్కాలని ప్రశ్నిస్తున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాల్య వివాహాలను అరికట్టి అమ్మాయిలు వారి జీవిత లక్ష్యాలను చేరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల కారణంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించడంలో ఆటంకం ఏర్పడుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల మూలంగా అమ్మాయిలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిరోహించలేక పోతున్నరన్నారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం కారణంగా శరీరక వృద్ధి కోల్పోతారని, ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. కాబట్టి బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అమ్మాయిలు సైతం బాల్య వివాహాలను వ్యతిరేకించాలని, ఎవరైనా అమ్మాయికి 18 ఏళ్ళు నిండకుండా వివాహం చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి తెస్తే 1098 హెల్ప్ లైన్ కు కాల్ చేయాలన్నారు. అక్టోబర్ చివరి వారం చైల్డ్ మ్యారేజ్ ప్రెవేన్షన్ వీక్ గా పరిగనించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు కార్యక్రమంలో జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, డీసీపీఓ రాంబాబు, సంక్షేమ శాఖ సిబ్బంది భాస్కర్, కళాశాలసిబ్బంది, విద్యార్థినులు, పాల్గొన్నారు.

## సమాజ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీసుల సేవలు వెలకట్టలేని

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఎస్పి రావుల గిరిధర్

### - పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను సన్మానించిన పోలీసులు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** సమాజ భద్రత కోసం ప్రాణాలను లెక్క చేయకుండా, అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్? ఆదర్శ్ సురభి అన్నారు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పోలీస్ సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి కలెక్టర్? జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ అమరవీరుల స్తుపానికి పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అమరులైన పోలీసుల గౌరవార్థం మౌనం పాటించారు అమరవీరుల పోలీస్ కుటుంబ సభ్యులకు కలెక్టర్, ఎస్పీలు సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం వ్యక్తగత జీవితాన్ని పక్కన పెట్టి, అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరులకు శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు జిల్లా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం దేశ సరిహద్దుల్లో సైన్యం ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపలా కాస్తుంటే అంతర్గతంగా దేశంలో పోలీస్ లు శాంతిభద్రతలు కాపాడుతున్నారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్‌లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయడం లేదని తెలిపారు. గత సంవత్సర కాలంలో శాంతిభద్రతలు కాపాడుతూ దాదాపు 250 కి పైగా పోలీసులు ప్రాణాలు కోల్పోయారని వారందరికీ నేడు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామదాసు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు డిఎస్పీ వీరా రెడ్డి, ఎస్సైలు, సీఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అయోడైజ్డ్ ఉప్పుతో ఆరోగ్యవహతమైన జీవితం - డాక్టర్ సంధ్యా కిరణ్మై



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** అయోడైజ్డ్ ఉప్పుతో ఆరోగ్యవహతమైన జీవితం సాధ్యమవుతుందని జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యా కిరణ్మై అన్నారు. సోమవారం ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం ధరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్య ఆరోగ్య సిబ్బందికి , వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలకు అయోడిన్ రుగ్మతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్ మై ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... అయోడిన్ కలిగిన ఉప్పుని వాడాలని, అయోడైజ్డ్ ఉప్పు వలన లాభాలను వివరించారు. మంచి శారీరక మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుతనం, ఉత్సాహం, మంచి జ్ఞాపకశక్తి కలిగి ఉండటం, సంగ్రహణ శక్తి పెరగడం, సక్రమంగా గర్భస్థ శిశువు పెరుగుదల, చదువుల్లో వయసుకు తగ్గ ప్రతిభను చూపడం.. వంటి లాభాలు ఉంటాయన్నారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకపోతే గర్భ స్రావం, మృత శిశువు జననం, గొంతు వాపు గాయిటర్, అతి తక్కువ బరువుతో పుట్టే శిశువులు, మరుగుజ్జుతనం, చెవిటితనం మూగ తనం, బుద్ది మాంద్యత, చదువులో వయసుకు తగ్గ ప్రతిభ చూపించలేకపోవడం వంటి నష్టాలు కలుగుతాయని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, ఎన్ సి డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సిహెచ్ఓ ఆనందయ్య, సూపర్వైజర్లు నర్సింలు, సుజాత, ప్రాథమిక ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులును సన్మానించిన కోన రాజశేఖర్

### - నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా నియమితులైన కురువ జవాహార్ గారిని కోన రాజశేఖర్. శనివారం నాడు. వారినీ కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసరు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకద్ర పట్టణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అని వరు తెలిపారు. అనంతరం.దేవరకద్ర మండలం గోవన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిరుపేద కుటుంబానికి చెందిన వడ్డే శ్రీను మరణం చెందగా ఇట్టి విషయాన్ని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారి దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా వారు దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి గారి ఆదేశానుసారం తక్షణమే గ్రామానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మన ఎమ్మెల్యే. ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. తదనంతరం ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర పట్టణ ఉపాధ్యక్షులు కురువ జోహార్ వెంకట్, బక్క రాములు, రాజు గౌడ్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు గోపనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వాకిటి పకిరన్న .శ్రీకాంత్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,సురేందర్ రెడ్డి,, కుమ్మరి బుచ్చన్న, వడ్డే ప్రసాద్, వడ్డే వెంకటన్న, మండ్ల వెంకటేష్ రాజు, అశోక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్సు సర్వీసుల ప్రారంభం



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి బస్ డిపో నుండి మద్దూర్ మండలం జాధవ రావు పల్లి,గుండుమాల్ మండలం కొమ్మూర్ మీదుగా కోయిలకొండ గ్రామాలకు నూతనంగా రెండు బస్సులను ప్రారంభించారు. సోమవారం కోస్గి బస్ స్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ కడా అధికారి వెంకటరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ కుమార్, ఆర్ ఎం శ్రీదేవి, అర్ ఎం ఓ లక్ష్మీధర్మ,డిపో మేనేజర్ లావణ్య చేతుల మీదుగా రెండు రూట్లకు కొత్త బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలకు ప్రయాణికుల సౌకర్యము కొరకు నూతన బస్సులను వేయడం జరిగిందన్నారు. కోస్గి డిపో నుండి మరిన్ని రూట్లలో బస్ లు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా నాయకులు నాగులపల్లి నరేందర్, రఘువర్ధన్ రెడ్డి, బెజ్జు రాములు, తుడుం శ్రీనివాస్, భానునాయక్, మాస్టర్ శ్రీనివాస్,ప్రకాష్ రెడ్డి, మేకల రాజేశ్, ఓంప్రకాష్, బాలేష్, డిపో అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456